క్లుప్తంగా

108లో ప్రసవం



గార్ల: గార్ల మండలం వేదనాయకపురం గ్రామానికి చెందిన దివిజ అనే మహిళకు పురిటినొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు సోమవారం గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తీసుకువచ్చారు. వైద్య సిబ్బంది 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది రవికుమార్, క్రాంతి మహిళకు వాహనంలోనే ప్రసవం చేయగా మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నారు.

పన్ను భారం మోపొద్దు



మహబూబాబాద్: తోపుడు బండ్ల కార్మికులపై మున్సిపాలిటీ పన్ను భారం మోపొద్దని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డికి వీధి వ్యాపార కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రేషపల్లి నవీన్, శ్రావణ్, రవి, దస్తగిరి, గణపతి, భద్రయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపిక



కేసముద్రం: ఢిల్లీలో ఈనెల 9నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి తాంగ్‌తా (మార్షల్ ఆర్ట్) పోటీలకు మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీహైస్కూల్‌కి చెందిన శాల్వ యశ్వంత్ అనే 10వ తరగతి విద్యార్థి ఎంపికైనట్లు హెచ్‌ఎం కోట కనకయ్య తెలిపాడు. గత డిసెంబర్ 18వ తేదీ నుండి 20 వరకు నెల్లికుదురులో జరిగిన పోటీల్లో పాల్గొన్న యశ్వంత్ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపాడు. ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ ఎండి.నజీరుద్దిన్, ఉపాధ్యాయులు నరేష్‌కుమార్, శ్రీనివాస్, గోపికృష్ణ, జావిద్, కుమార్, స్వామి, భార్గవి, రమేష్, ఫాహీం, పద్మ పాల్గొన్నారు.

గోదారంగనాథుల కల్యాణోత్సవం



మహబూబాబాద్ రూరల్: దనుర్మాస వ్రత మహోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణంలోని మహేశ్వరీ భవన్ లో గోదారంగనాథుల కల్యాణోత్సవం సోమవారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. గోదాదేవిగా రీతి బజాజ్, రంగానాథుడిగా పీయూష్ లోయను అలంకరించి వాహనంపై పట్టణంలో బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపు చేశారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని రెడ్యాల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి జాటోతు పండు జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ధరావత్ మోహన్ నాయక్ సోమవారం తెలిపారు. అనంతం విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హీరాసింగ్, వెంకన్న, రాంమూర్తి, కాంతారావు, సదర్, కిషన్, వెంకటలక్ష్మి, శిరీష, దేవులా, రాజు, అంజమ్మ పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనులు ప్రారంభం



కురవి: మండలంలోని నేరడ గ్రామంలో ఎంపీపీ నిధులు రూ.5లక్షలతో సైడ్ డ్రెయినేజీ పనులను ఎంపీపీ గుగులోత్ పద్మావతిరవినాయక్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండోజు శ్రీనివాస్, కొసలయ్య, సొసైటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, రవీందర్, ఉపేందర్, వెంకట్ పాల్గొన్నారు.

మూత 'బడులు'

- విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత
- అనుబంధ గ్రామాల్లో పరిస్థితి
- సర్కారు బడులను తెరిపించాలని కోరుతున్న స్థానికులు

పెద్దవంగర: ఒకప్పుడు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉంటే దేవాలయాలుగా గ్రామీణ ప్రజలు భావించేవారు. ప్రభుత్వాలు సైతం ప్రతి ఊరిలో బడి ఉండాలని లక్షలు వెచ్చించి పాఠశాల భవనాలు నిర్మించారు. కాగా మండలంలోని అనుబంధ గ్రామాలతోపాటు తండాల్లోని ప్రాథమిక పాఠశాలలను విద్యార్థులు లేరన్న సాకుతో విద్యాశాఖ అధికారులు మూసివేశారు. తల్లిదండ్రులకు సర్కారు బడుల్లో చదివించాలని ఉన్నా వాటిని మూసి వేయడంతో ప్రైవేట్ పాఠశాలలకు పంపుతూ ఫీజులు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో 18 ప్రాథమిక, 05 ప్రాథమికోన్నత, 05 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటితో పాటు కేజీబీవీ, జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలు ఉన్నాయి. ఎంఈఓ పరిధిలో 30పాఠశాలలు పని చేస్తున్నాయి. వీటిలో 2,194 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మండలంలో చాలా బడులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రహరీలు లేకపోవడం, తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు, తదితర సమస్యలు రాజ్యామేలుతున్నాయి. పలు పాఠశాలలో తరగతుల గదులు లేకపోవడంతో ఒకేచోట కూర్చోబెట్టి బోధిస్తున్నారు.

నాలుగు బడులు మూత

మండలంలోని కాంద్యాతండా, రాజ్‌మాన్ సింగ్‌తండా, ఏనమీది తండా, పాఠశాలు మూత పడ్డాయి. పడమటితండా 2013-14, జయరాంతండా 2014-15, భద్రుతండా 2015-16, సోమ్లా తండా 2022-23 ఏడాదికి ఒక్కటి చొప్పున నాలుగు ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. శంకర్ తండా, బావోజీ తండా, ఉప్పరగూడెం ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయులతో కొనసాగుతున్నాయి. వీటిలో 9 నుంచి 14 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయుడు సెలవు పెడితే విద్యార్థులకు సైతం సెలవే అన్న పరిస్థితి నెలకొంది.



జయరాం తండాలో మూతబడిన పాఠశాల



ఏనమీదితండాలో మూతబడిన పాఠశాల

పాఠశాలలను తెరిపించాలి



మూత పడిన ప్రాథమిక పాఠశాలలను నూతనంగా ఏర్పడి ప్రభుత్వమైన ప్రత్యేక చొరవతీసుకొని తెరిపించాలి. సర్కారు బడులు మూత పడడంతో పిల్లలను చదివించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ చొరవచూపాలి. క్షేత్ర స్థాయిలో పిల్లలు తగ్గిపోవడానికి కారణాలు గుర్తించి చర్యలు చేపట్టాలి.

\- ఈదురు సత్యనారాయణ, చిట్యాల, సామాజిక కార్యకర్త

పాఠశాలలపై దృష్టి సారించాలి



ప్రభుత్వ పాఠశాల నిర్వహణ విషయంలో ప్రభుత్వం చర్యలు ఫలించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మౌలికవసతులు లేకపోవడం, బడిబాట కార్యక్రమాల్లో నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో చేపట్టడం లేదు. పాఠశాలలు గతేడాది కేజీబీవీలో తప్ప మండలంలోని ఏ ఒక్క ఉన్నత పాఠశాలల్లో కూడా పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించ లేదు.

\- కనుకుట్ల నరేష్, పోచంపల్లి

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

- డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



కురవి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఎన్నికల వరకే రాజకీయాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గుగులోత్ పద్మావతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో తనకు మొదటి మండల సభ అయితే సర్పంచ్‌లకు చివరి సమావేశం అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గతంలో చేసిన పనులకు బిల్లులు వచ్చేందుకు అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. చేసిన పనుల వివరాలను అందజేస్తే సంక్రాంతి తర్వాత సమావేశం నిర్వహించి అందరికి సహకారం అందజేస్తామన్నారు. మండల సభలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికను చదివి వినిపించారు. జర్నలిస్టులకు నివాస స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయూ) సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందరజేశారు. జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డితోపాటు కురవి, సీరోలు మండలాలకు చెందిన సర్పంచ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరస్వతీ, జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి, తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

దంతాలపల్లి: త్వరలో జరగబోయే గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేసి గెలుపు సాధించాలని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అన్నారు. సోమవారం తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో ఎన్ఆర్ఐ అనుమాండ్ల ఝాన్సీ, రాజేందర్‌రెడ్డి దంపతులు నిర్మిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్తూ, మండలకేంద్రంలో ఆగి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనువాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నెమ్మది యాకన్న, సాయి, రమేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కురవి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్, నాయకులు ఓదెల శివకుమార్, దైద వెంకటేశ్వర్లు, మధుసూదన్, మనోహర్, విజయ్‌రాజ్, వెంకట్‌రాజ్ పాల్గొన్నారు. అలాగే నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



దీక్షలో కూర్చున్న రైల్వే కార్మికులు

డోర్నకల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డోర్నకల్ రైల్వే స్టేషన్ ఆవరణలో సోమవారం రైల్వే ఉద్యోగులు, కార్మికులు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, పిలుపు మేరకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ మాజీ ఏడీఎస్ పోటు వెంకటరమణ, డోర్నకల్ బ్రాంచ్ సెక్రెటరీ చరణ్‌నాయక్, చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్లు సత్యనారాయణ, శేషు, బాలాజీ, అసిస్టెంట్ సెక్రెటరీలు కరణ్‌సింగ్, శ్రీనివాస్, కోశాధికారి శోభన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సీపీఎం నాయకులు శ్రీనివాస్, దాసరి మల్లేశం, వెంకటేశ్వర్లు దీక్షకు మద్దతు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికసిత భారత్ యాత్ర తెలంగాణ జోనల్ అధికారి డాక్టర్ పూర్ణిమా కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత భారత్ యాత్ర మండలంలోని అరిపిరాల, దుబ్బతండలకు సోమవారం చేరుకుంది. కేంద్ర పభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధికారులు మధు, మురళీధర్, సర్పంచ్ కుమార్ నాయక్, బీజేపీ నాయకులు శ్రీమాన్, కుమార్, రాజేష్, యాకన్న, రవి, నవీన్, సంతోష్, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి



వాటర్ ఫ్రీజర్‌ను ప్రారంభిస్తున్న ఏఎస్పీ చెన్నయ్య

కేసముద్రం: సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని ఏఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల కోసం ఏఎల్ మల్లయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రీజర్‌ను ఆయన ప్రారంభించాడు. విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన సూచించాడు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టు శ్రీనివాస్, హెచ్‌ఎం రాజు, దాతలు అంబటి లక్ష్మమ్మ, సుధాకర్, సంతోష్, కృష్ణవేణి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ సభ్యుడు కిషన్‌నాయక్

బయ్యారం: ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలు 100రోజుల్లో అమలు చేస్తామని టీపీసీసీ సభ్యుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడారు. అభయహస్తం లబ్ధిదారుల అందరికీ పథకాలు అందుతాయని, ఎవరూ పైరవీకారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, పట్టణ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు ధనసరి కోటమ్మ, బోడ రమేష్, వెంకటేశ్వర్లు, వట్టం స్వరూప, కారం భాస్కర్, చింత సుభద్ర, ఎంపీటీసీలు తమ్మిశెట్టి కుమారి, భూక్యా లక్ష్మి పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

మహబూబాబాద్: వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, ఆ విషయంలో జరిగిన అవకతవకలపై విచారణ చేసి మంజూరు చేయాలని జర్నలిస్టులు బి.సుమన్, చక్రధర్, రమేష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. పనిచేసే జర్నలిస్టులకు కార్డులు ఇచ్చి, నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చిన అక్రిడిటేషన్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్, రాము, రామారావు, రామచంద్రు, గౌస్, శ్రీధర్ పాల్గొన్నారు.

సేంద్రియ ఆహారంతో ఆరోగ్యం



కేసముద్రం: ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం: సేంద్రియ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండల కేంద్రంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను సోమవారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ జైపాల్ రెడ్డి, అధికారి శ్యాంసుందర్, సీఈఓ సంతోష్‌కుమార్, డైరెక్టర్లు పాదిల నర్సింహరెడ్డి, గండి శ్రీనివాస్, శాగంటి శ్రీను, జైపాల్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, రమేష్, సర్పంచ్ బట్టు శ్రీను, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి



దంతాలపల్లి: ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీఓ

దంతాలపల్లి తొర్రూరు: ప్రజాపాలన సభలలో ప్రజలు చేసుకున్న దరఖాస్తుల ప్రక్రియను ఆన్‌లైన్‌లో త్వరగా పూర్తి చేయాలని తొర్రూరు ఆర్డీఓ నర్సింహరావు అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించాడు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీఓ అన్సర్‌పాషా పాల్గొన్నారు.

వేగవంతం చేయాలి

మహబూబాబాద్: ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమంను చైర్మన్ పరిశీలించాడు. కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్ , తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఆన్‌లైన్ ప్రక్రియ

డోర్నకల్: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పకడ్బందీగా కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను సోమవారం కమిషనర్ పరిశీలించాడు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మండల అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కేసు నమోదు

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన బి.తావుర్య కాపుసారా తీసుకొస్తూ పోలీసులకు పట్టుబడినట్లు ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ సోమవారం తెలిపాడు. 8 లీటర్ల కాపుసారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించాడు.

అనారోగ్యంతో హెచ్‌ఎం మృతి



మల్లయ్య (ఫైల్)

కొత్తగూడ: కొత్తగూడ మండలకేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం నాగమల్లయ్య(48) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు నివాళులర్పించారు.

ఆర్థికసాయం

గూడూరు: మండలంలోని చక్కతండాకు చెందిన బానోతు జమ్కు ఇటీవల మృతిచెందింది. విషయం తెల్సుకున్న సర్పంచ్ బానోతు మంగ బాలాజీనాయక్ దంపతులు సోమబవారం మృతురాలి కుటుంబానికి రూ.5వేల నగదుతోపాటు బియ్యం పంపిణీ అందజేశారు.

మొక్కుల చెల్లింపు

కేసముద్రం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఎమ్మెల్యేగా డాక్టర్ మురళీనాయక్ విజయం సాధిస్తే తిరుపతికి వస్తానని కేసముద్రం విలేజీకి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బుర్ర వెంకట్‌రెడ్డి మొక్కుకున్నాడు. ఈమేకు సోమవారం కేసముద్రంస్టేషన్ నుంచి తిరుపతికి బయలుదేరాడు.

గడ్డివామి దగ్ధం

గార్ల: మండలంలోని చిన్నకిష్టాపురం పంచాయతీ మంగలితండాకు చెందిన బాదావత్ వీరన్న 4ఎకరాల గడ్డివాముకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. సుమారు రూ.40వేల వరకు నష్టం వాటిల్లినట్లు స్థానికులు పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

డోర్నకల్: మండలంలోని హూన్యాతండాలో సోమవారం గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను సొసైటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకుడు గుగులోత్ దేవీశంకర్‌నాయక్ ప్రారంభించాడు. కార్యక్రమంలో మోతీలాల్, విజయ్, భూక్యా శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలో అక్షరవాహిని ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అక్షర పాఠశాల అవరణలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని సోమవారం క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సింగారపు యాకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నివాళి

మరిపెడ రూరల్: మండలంలోని తాళ్లఊకల్ గ్రామానికి చెందిన మరిపెడ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొంపెల్లి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం మృతుడి దశదిన కర్మలకు ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్



తొర్రూరు రూరల్: గౌడ సహకార పరపతి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా సంఘం 19వ వార్షిక సమావేశంలో ఎన్నుకున్నారు. పూర్వ అధ్యక్షుడు తాళ్లపెల్లి హేమాద్రిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ సోమవారం తెలిపాడు. అధ్యక్షుడిగా దీకొండ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జలగం శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా బాలగాని నర్సయ్యగౌడ్‌లతోపాటు సభ్యులను ఎన్నుకున్నారు.

ఎస్సైకి సన్మానం

గార్ల: గార్ల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నిమ్మతోట జీనత్‌కుమార్‌ను సోమవారం యాదవసంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ శాలువాలతో ఘనంగా సత్కరించాడు. కార్యక్రమంలో సంఘం నాయకులు మీగడ శ్రీనివాస్, గోళ్ల గణేష్‌యాదవ్, నవీన్, జడ శ్రీను, దుర్గారావు, శేషుకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రెండు నెలల అల్పాహారం



నెల్లికుదురు: మండలంలోని మునిగలవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు రెండు నెలలపాటు అల్పాహారం అందించడానికి దాతలు ముందుకు వచ్చారు. స్థానిక ఎస్సై క్రాంతికిరణ్, మరిగంటి తిరుమాలాచార్యులు సోమవారం ముందుకు వచ్చి అల్పాహార దాతలుగా నిలిచారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, హెచ్‌ఎం స్వప్న పాల్గొన్నారు.

సన్మానం



మహబూబాబాద్ రూరల్ : రాజమండ్రిలో ఈనెల 5,6,7 తేదీల్లో జరిగిన 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన కవి, రచయిత గుర్రపు సత్యనారాయణకు ఘనసన్మానం నిర్వహించారు. ఆది కవి నన్నయ వేదిక తెలుగు భాష సదస్సులో ×తెలుగు భాష అభివృద్ధికి మనుగడకు వికాసానికి ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు పదహారు ప్రతిపాదనల్లతో సత్యనారాయణ సమర్పణ చేసి సభికుల మన్ననలు పొందాడు.

ఇంటింటికీ రాములోరి అక్షింతలు



మనుకోటలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్త బృందం ప్రతినిధులు



గూడూరు: అక్షింతలు స్వీకరించిన సీఐ దంపతులు

అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను రామభక్తులు సోమవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ అనంతరం తమ ఇళ్లలో తలపై అక్షింతలు చల్లుకోవాలని తెలిపారు.

\- సాక్షి నెట్‌వర్క్



కేసముద్రం: అమీనాపురంలో..

ఉపాధ్యాయుడికి సన్మానం

గార్ల: గణిత దినోత్సవంను పురస్కరించుకొని ఇటీవల హైదరాబాద్ ఎస్సీఈఆర్టీ గణితం సెమినార్‌లో జిల్లా నుంచి పాల్గొన్న ఉపాధ్యాయుడు పాపావత్ యాదగిరిని సోమవారం మర్రిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంఈఓ బి.పూల్‌చంద్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా బుజ్జి, హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శివ, ఈరు, రామచంద్రు, వీరు, వెంకటేశ్వర్లు, బాలాజీ పాల్గొన్నారు.

వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

తొర్రూరు రూరల్: మండలంలోని వెలికట్ట గ్రామ శివారులో చేస్తున్న వ్యవసాయ పనులపై అభ్యాస్ స్కూల్‌కు చెందిన విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ప్రధానంగా వరినాట్లు వేయాడం, వరినారును తీయాడం, పొలం దున్నడం వంటి పనులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కర్సడెంట్ నరేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమలత, స్కూల్ ఇన్‌చార్జ్ శివ పాల్గొన్నారు.